# INDIAN INSTITUTE OF MANAGEMENT AND COMMERCE

**U.G. & P.G College**

(SPONSORED BY VASAVI FOUNDATION) ( AFFILIATED TO OSMANIA UNIVERSITY)

**Internal Quality Assurance Cell**

6-1-91,Adj.Telephone Bhavan,Khairtabad,Hyd-500004

**(RE-ACCREDITED BY NAAC WITH A+ GRADE)**

**An ISO 9001: 2015 Certified College**

Applied Knowledge Leads to Growth! IIMC Estd : 1973



विकसित भारत अभियान

## planet FINANCE BUSINESS SCHOOL

## IMS Learning Resource Pvt. Ltd.,

Jointly Organise

# ENGLISH TALENT TEST

**(Multiple Choice Questions)**

**For U.G. & P.G. Students only**

**on Thursday,21.03.2024 at 2 p.m.**

**Venue: Indian Institute of Management and Commerce**
6-1-91, Adj.Telephone Bhavan, Khairatabad, Hyderabad.

**Objective:**
To test the English Language proficiency among the students.

**Outcome:**
The students are able to enhance their Language Skills.

1 **1ST PRIZE RS.3000/-**

2 **2ND PRIZE RS.2000/-**

3 **3RD PRIZE RS.1000/-**

**CONSOLATION PRIZES (5) EACH RS. 500/-**

**Spot Registrations Commence from: 12.30 p.m.**

For details Contact:

| | |
|---|---|
| Mrs. C.R.L. Kalyani | Mobile No: 8790765677 |
| Mrs. Tanvi Jadhav | Mobile No: 9704367878 |
| Ms. N. Karuna Sree | Mobile No: 6281626385 |
| Mrs. M. Mamatha | Mobile No: 9676976444 |
| Mrs. P. Naga Lakshmi | Mobile No: 8374567938 |

- Entry Fee 20/-
- Admission: First come first served basis
- Duration: 1 hr.

IMS
Trusted for Success
Established 1977

planet FINANCE BUSINESS SCHOOL
HI-TECH CITY, HYDERABAD

23237902/23231542 / 9553162767
www.iimchyd.ac.in
www.iimchyderabad.com
info@iimchyd.co.in
iimc1973@gmail.com

# సాక్షి

## విద్యార్థులకు ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్




ఖైరతాబాద్: ఆంగ్ల భాషా ప్రావీణ్యంపై నైపుణ్యాన్ని అంచనా వేయడం కోసం ఐఐఎంసీ కళాశాలలో ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. గురువారం ఐఐఎంసీ ఆంగ్లభాషా విభాగం, ప్లానెట్ ఫైనాన్స్ బిజినెస్ స్కూల్, ఐఎంఎస్ లెర్నింగ్ రిసోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40 కళాశాలల నుంచి 590 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆంగ్ల భాష వ్యక్తీకరణకు సంబంధించి 100 ప్రశ్నలతో 60 నిమిషాల పాటు పరీక్ష నిర్వహించారు. టాలెంట్ టెస్ట్ అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సెయింట్ ఆన్స్ కళాశాలకు చెందిన శ్రీజ మొదటి బహుమతిగా రూ. 6 వేలు, రెండవ బహుమతిగా లక్ష్మికి ఐఐఎంసీ కళాశాల రూ. 4 వేలు, సెయింట్ జార్జిస్ ఉమెన్స్ కళాశాల నుంచి గ్లోరియా కరిష్మాకు, ఐఐఎంసీ కళాశాల కామిక్షి కశ్వితో పాటు మరో నలుగురికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇలాంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలపై పట్టు సాధించడంతో పాటు వారిలోని ప్రావీణ్యాన్ని వెలికితీయవచ్చని ప్రిన్సిపాల్ కూర రఘువీర్ తెలిపారు.

22/03/2024 | Hyderabad(Khairtabad) | Page : 11
Source : https://epaper.sakshi.com/

# ఈనాడు

epaper.eenadu.net

## ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ


విజేతలతో ప్రిన్సిపల్ రఘువీర్, అధ్యాపకులు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై గల పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంచేలా ఐఐఎంసీ కళాశాల, ప్లానెట్ ఫైనాన్స్ బిజినెస్ స్కూల్, ఐఎంఎస్ లెర్నింగ్ రిసోర్స్ సంయుక్తంగా అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అంతర్ కళాశాలల ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్ నిర్వహించాయి. గురువారం లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాలలో జరిగిన టెస్ట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 40 కళాశాలల నుంచి 590 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆంగ్ల భాష వ్యక్తీకరణకు సంబంధించిన 100 ప్రశ్నలతో పరీక్ష నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి శ్రీజ - సెయింట్ ఆన్స్ కళాశాల, శ్రీలక్ష్మి - ఐఐఎంసీ, రెండవ బహుమతి గ్లోరియా కరిష్మా - సెయింట్ జార్జిస్ ఉమెన్స్ కళాశాల, కామాక్షి కశ్వి - ఐఐఎంసీ, ప్రోత్సాహక బహుమతులు నిశాంత్ సుమయ్య - సెయింట్ జార్జిస్ ఉమెన్స్ కళాశాల, కౌశిక్, ముక్తానంద్, కావ్య - ఐఐఎంసీ పొందారు. అనంతరం ఐఐఎంసీ ప్రిన్సిపల్ రఘువీర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష నిర్వహణతో విద్యార్థుల్లో ఆ భాషా నైపుణ్యాలపై అవగాహన పెంపొందించామన్నారు.

Date : 22/03/2024 EditionName : TELANGANA( HYDERABAD )
PageNo : 08

# నమస్తే తెలంగాణ

## ఐఐఎంసీలో ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్



ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రఘువీర్

ఖైరతాబాద్, మార్చి 21: ఐఐఎంసీ కళాశాల ఆంగ్ల భాష విభాగం, ప్లానెట్ ఫైనాన్స్ బిజినెస్ స్కూల్, ఐఎంఎస్ లెర్నింగ్ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తాధ్వర్యంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులతో ఆంగ్ల భాషపై ఉన్న పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను అంచనా వేయడం కోసం గురువారం కళాశాలలో అంతర్ కళాశాలల ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో తెలంగాణ వ్యాప్తంగా 40 కళాశాల నుంచి 590 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూర రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

22/03/2024 | Hyderabad | Page : 9
Source : https://epaper.ntnews.com/

## ఇంగ్లిష్ టాలెంట్ పరీక్షకు అనూహ్య స్పందన


పోటీ పరీక్షలో నగదు బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో ఐఐఎంసీ ప్రిన్సిపల్ రఘువీర్

ఖైరతాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను అంచనా వేసేందుకుగాను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్(ఐఐఎంసీ)లో జరిగిన ఇంగ్లిష్ టాలెంట్ పరీక్షకు మంచి స్పందన లభించింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 కళాశాలల నుంచి 590 మంది అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇందులో పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. ప్లానెట్ ఫైనాన్స్ బిజినెస్ స్కూల్, ఐఎంఎస్ లెర్నింగ్ రిసోర్స్‌ల సంయుక్త సహకారంతో జరిగిన ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులను, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇందులో కళాశాల ప్రిన్సిపల్ కూర రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.